# కర్నూలు | నంద్యాల వార్త

9 మార్చి , 2025 ఆదివారం పేజీలు 4


## అమ్మాయిల విద్యతోనే.. అభివృద్ధి సాధ్యం : డీఎస్పీ హేమలత

: ఘనంగా మహిళా దినోత్సవం.

**ఆదోని మార్చి 8 ప్రభాతవార్త :** అమ్మాయిల విద్యాతోనే అభివృద్ధి సాధ్యమని డీఎస్పీ హేమలత అన్నారు శనివారం అమరావతి పాఠశాల నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా హాజరు అయ్యారు అదేవిధంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి మరియు మాజీ ఫుడ్ ఫంక్షన్ నెంబర్ గుడిసె ఆది కృష్ణమ్మ హాజరయ్యారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంగరంగ వైభవముగా కన్నుల పండుగగా మరి ఒక పండుగ వాతావరణం కనిపించింది పిల్లల యొక్క మాతృమూర్తులు వారి పిల్లల ద్వారా శుభాకాంక్షలు తెలుపుతూ పాఠశాల వేదిక పైన అనేక మహిళామూర్తులు తోటి నారీమణులతో వారి యొక్క సంతోషాన్ని పాలుపంచుకున్నారు. అదేవిధంగ గుడిసె ఆది కృష్ణమ్మ ఆధ్వర్యంలో ఆమె నివాసంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు ముందుగా కేక్ కట్ చేసి ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకున్నారు ముఖ్య అతిథులుగా డాక్టర్ ఆశలత. సోషల్ వెల్ఫేర్ వేంపుల సుజాత మహిళా మండలి నాయకురాలు జయంతి. బేగ్. నూర్జహాన్. టిడిపి నాయకురాలు శాంతి. చంద్రమ్మ హాజరయ్యారు వీరికి సన్మానం చేయడం జరిగింది. అదేవిధంగా మండగిరిలో మహిళా దినోత్సవానికి ముఖ్య అతిథులుగా అదే గుడిసి కృష్ణమ్మ హాజరయ్యారు

## అన్నక్యాంటీన్ల నిర్వహణ అద్భుతం

**- నగర పాలక కమిషనర్ యస్ రవీంద్రబాబు**

**కర్నూలు మున్సిపల్, మార్చి 8, ప్రభాతవార్తః** నగరంలో అన్నక్యాంటీన్ల నిర్వహణ అద్భుతంగా ఉందని దానికి ప్రజల ఫీడ్‌బ్యాక్‌కే నిదర్శనమని నగర పాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు అన్నారు. శనివారం ఆయన పాత బస్టాండ్, కలెక్టరేట్, ప్రభుత్వాసుపత్రిలోని అన్నక్యాంటీన్లను అకస్మికంగా తనిఖీచేశారు. టిఫిన్ చేస్తున్న లబ్దిదారులను ఆత్మీయంగా పలకరించి ఆహార రుచి శుభ్రత నిర్వహణపై ఆరా తీశారు. అక్కడే ఉన్న మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఏమైనా సమస్యలుంటే నగర పాలక అధికారులతో సమన్వయం చేసుకోని పరిష్కరించుకోవాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్వహణ సక్రమంగా ఉండాలని సూచించారు. పేద ప్రజలు బయటకు వచ్చినప్పుడు భోజనం కోసం వందలరూపాయలు ఖర్చుచేయలేక పస్తులుంటున్నారని వారిని దృష్టిలో వుంచుకొని రాష్ట్ర ప్రభుత్వం రూ.5లకే భోజనం అందించేందుకు అన్నక్యాంటీన్లు ఏర్పాటు చేసిందన్నారు. నగరంలో ఐదు మాసాల క్రితం ఐదు అన్నక్యాంటీన్లను ప్రారంభించగా ఇప్పటి వరకు రూ.7,20,652 మంది భోజనం చేశారని కమిషనర్ పేర్కొన్నారు.

# మహిళ పాత్ర..విశిష్టం..!

- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
- స్వయం సహాయక సంఘాల మహిళలు కోటీశ్వరులు కావాలి
- బాల్యవివాహాలను అరికట్టడంలో మహిళలు బాధ్యత తీసుకోవాలి : జిల్లా కలెక్టర్

**కర్నూలు, మార్చి 08, ప్రభాతవార్త :** కుటుంబంలో, సమాజంలో మహిళ పాత్ర విశిష్టం అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శనివారం నగరం లోని ఎమ్ఆర్సీ కన్వెన్షన్ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషాతో పాటు కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి , జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య , డిప్యూటీ మేయర్ శిద్దారెడ్డి రేణుక, వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మ, కార్పొరేషన్ల డైరెక్టర్ లు, అధికారులు, పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా పండుగలా జరుపుకోవడం సాధించడమే మహిళలు సాధించిన గొప్ప గెలుపుగా అభివర్ణించారు..మహిళల పట్ల లింగ వివక్ష, ఓటు హక్కు, చదువుకునే అవకాశం లేని పరిస్థితులను అధిగమించి నేడు ఈ స్థానానికి ఎదగడం అంటే ఇదంతా మహిళలు ప్రపంచ వ్యాప్తంగా చేసిన పోరాటమేనని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. సమాజంలోనే కాదు కుటుంబంలో కూడా మహిళ పాత్ర చాలా విశిష్టమైనదని కలెక్టర్ తెలిపారు.. పిల్లల్ని పెంచడం, విద్యాబుద్ధులు నేర్పించడం, వారిని ప్రయోజకులుగా చేయడంలో తండ్రి బాధ్యత కంటే తల్లి బాధ్యత ఎక్కువని కలెక్టర్ ప్రశంసించారు. జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టే బాధ్యతలో మహిళలు తగిన సహకారం అందించాలని కలెక్టర్ కోరారు..జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వీటి వల్ల ఎన్నో అనర్థాలు కలుగుతాయని కలెక్టర్ తెలుపుతూ, మీ గ్రామాలలో ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లయితే వెంటనే ఐసిడిఎస్ పిడి కి సమాచారం ఇచ్చే విధంగా బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ మహిళలకు తెలిపారు... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల ద్వారా మహిళలకు చేయూత అందించడం జరుగుతోందన్నారు.. ఇందులో భాగంగా సెర్ప్ నుండి బ్యాంక్ లింకేజ్ ద్వారా రూ. 100 కోట్లు, మెప్మా నుండి రూ.34 కోట్లు అందించడం జరుగుతోందని, నిన్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా ఎమ్ఎస్ఎంఈ ప్రోగ్రాం కింద రూ. 55 కోట్ల రుణాలను అందించడం జరిగిందన్నారు.. స్వయం సహాయక సంఘాల మహిళలు గతంలో లక్షాధికారి కావాలన్న లక్ష్యంతో పని చేసే వారని, ఇప్పుడు ఆ లక్ష్యం కోటీశ్వరురాలు గా ఎదిగేలా ఉండాలన్నారు.. స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉత్పత్తులు అద్భుతంగా ఉన్నాయని, అయితే వీటికి తగిన మార్కెటింగ్ లేదన్నది తన అభిప్రాయం అన్నారు.. ఇందుకు సంబంధించి ఓ ఎం జి సి అనే ఆన్లైన్ ప్లాట్ ఫాం ను వినియోగించుకుని స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులను ఫోటో లేదా వీడియో తీసి ఆన్లైన్లో అప్లోడ్ చేసినట్లయితే ఉత్పత్తుల ఆర్డర్లను ఎక్కువగా బుక్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు.. దీనికి సంబంధించి ఫ్లిప్కార్ట్ తో కూడా ప్రభుత్వం టై అప్ అవుతోందని, తద్వారా భవిష్యత్తు లో ఉత్పత్తులకు మార్కెటింగ్ పెరిగే అవకాశం ఉంటుందన్నారు.. వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ సంజమ్మ, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, డిఆర్వో సి.వెంకటనారాయణమ్మ, ఐసిడిఎస్ పిడి నిర్మల, మెప్మా పీడీ శివ నాగ లీల, డిఆర్డిఏ పిడి రమణా రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి అరుణ మహిళల గొప్పతనం గురించి కొనియాడారు.. ఈ కార్యక్రమంలో కర్నూలు మునిసిపల్ కమిషనర్ రవీంద్రబాబు, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి దీప్తి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి జయమ్మ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తులసీదేవి మైనార్టీ కార్పొరేషన్ అధికారి సబిహా పర్వానా, రెసిడెన్షియల్ పాఠశాలల జిల్లా కో ఆర్డినేటర్ శ్రీదేవి, కర్నూలు అర్బన్ తహశీల్దార్ వెంకట లక్ష్మీ, తదితర జిల్లా అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు..

## కూటమి ప్రభుత్వంలో మహిళలకే పెద్దపీట

**: మహిళా దినోత్సవంలో ఎంఎల్ఏ బుడ్డా**

**ఆత్మకూరు,మార్చి08,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తోందని శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించడం జరిగింది. స్వయం ఉపాధితో కుటుంబాన్ని పోషిస్తున్న ఆరుగురు మహిళలను ఎంపిక చేసి వారిని సత్కరించి, ఒక్కో మహిళలకు రూ.10వేలు చొప్పున ఎంఎల్ఏ బుడ్డా సొంత నిధులు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, తహశీల్దార్ రత్నరాధిక, ఎంపిడిఓ, మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు, పోలీసు, మున్సిపల్ అధికారులు, పొదుపు సంఘాల మహిళలు, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలందరు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

**-డా.శాంతికళ**

**కర్నూలు హాస్పిటల్, మార్చి 8, ప్రభాతవార్తః** ప్రతి మహిళ తమ ఆరోగ్యంపై శ్రద్ధతీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.శాంతికళ సూచించారు. శనివారం కిమ్స్ హాస్పిటల్‌లో ఏర్పాటుచేసిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలందరు ఇప్పుడు అన్నిరంగాల్లో రాణిస్తున్నారు. మగవారితో సమానంగా సమాజంలో గౌరవం పొందుతున్నారు. అయితే వారిలో వచ్చే సమస్యలపై ఇంకా పూర్తి అవగాహన పొందలేకపోతున్నారు. అనంతరం కిమ్స్ ఆసుపత్రి సిఓఓ డా.సునీల్ సేపూరి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల కోసం ప్రత్యేక హెల్త్ చెకప్ ప్యాకేజితో పాటు గుండె సంబంధిత పరీక్షల కోసం ప్రత్యేక ప్యాకేజిలను అందుబాటులోకి తీసుకోచ్చామన్నారు. ఈఅవకాశం కర్నూలులోని మహిళలందరికి ఉపయోగపడుతుందన్నారు. గైనకాలజీ విభాగాధిపతి డా.లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ పురుషులతో పోలిస్తే మహిళల్లో ఆరోగ్యసమస్యలు ఎక్కువగా వస్తుంటాయి. ప్రత్యేకంగా మహిళల కోసం అన్నిరకాల పరీక్షలు ఉంటాయి క్రమం తప్పకుండా అయా పరీక్షలు చేయించుకోవడం వలన భవిష్యత్తులో వచ్చే ఆరోగ్యసమస్యలు ఆరికట్టవచ్చన్నారు.

## మహిళలకు బాధ్యతలు అప్పగిస్తే అద్భుతాలు సృష్టిస్తారు : టిడిపి జిల్లా అధ్యక్షుడు పి తిక్కారెడ్డి

**కర్నూలు హాస్పిటల్, మార్చి 8, ప్రభాతవార్తః** "యత్ర నార్యంతు పూజ్యతే..తంత్రే దేవతా" ఎక్కడ మహిళలు పూజింపబడతారో అక్కడ దేవతలుంటారన్నది నగ్నసత్యమని టిడిపి జిల్లాఅధ్యక్షులు పితిక్కారెడ్డి అన్నారు.శనివారం జిల్లా టిడిపి కార్యాలయంలో కర్నూలు పార్లమెంటు తెలుగు మహిళా అధ్యక్షురాలు ముంతాజ్ బేగం అధ్యక్షతన జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కెవి సుబ్బారెడ్డి,కెవి పద్మల తారెడ్డి, కప్పట్రాళ్ళ బొజ్జమ్మ, సంజీవ లక్ష్మి ముఖ్యులుగా హాజరయి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా బారీ కేక్‌ను కటౌచేసి ఒకరికొకరు పంచుకున్నారు. పార్టీ నాయకులు విద్యాసంస్థల అధినేత

కెవి సుబ్బారెడ్డి మహిళలకు కుట్టుమిషన్లు, సైకిళ్లు పంపిణి చేశారు. ఈసందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ నేటి మహిళలు అన్నివిషయాల్లో పురుషులతో సమానంగా పోటీపడుతూ ముందుకు వెళ్తున్నారని తెలియజేశారు. టిడిపి వ్యవస్థాపకులు, స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామరావు మహిళల పట్ల గౌరవ భావంతో వారిని అన్నివిధాలుగా ప్రొత్సహించారని అస్తిలో సమాన హక్కులు మహిళలు పొందేలా చేశారని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, రాజకీయాల్లో కూడ రిజర్వేషన్లు అమలు చేశారని దీంతో ఎంతో మంది ఉన్నత పదవులు కూడ అదిష్టించారని అనాడు ఎన్టీఆర్‌చూపిన చోరవతో రాణించారన్నారు. చంద్రబాబు నాయుడు మహిళలను రాజకీయాల్లో ప్రొత్సహించడమే కాక అత్యున్నతమైన స్పీకర్ పదవి ఒక ఎస్సీ మహిళ కావలి ప్రతిభారతిని ఎంపిక చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో గాయత్రి మల్లేశ్వరీ, రాణి, జానకమ్మ, నాజీమ్ మహిళలతో పాటు పార్టీ నాయకులు పి రామచంద్రనాయుడు, పి హనుమంతరావు చౌదరి, కె మహేష్‌గౌడ్, కె చంద్రకాంత్, బాల వెంకటేశ్వం రెడ్డి, సత్రం రామక్రిష్ణుడు, బేత కృష్ణుడు, ఆర్ బాబు రావు, యస్‌షేక్షావలి,అదిత్యారెడ్డి పాల్గొన్నారు.

## అహోబిలంలో వైసీపీ చేసిన అభివృద్ధి తప్ప టిడిపి చేసింది ఏమిలేదు

**-మాజీ ఎమ్మెల్యే గంగుల నాని**

**ఆళ్లగడ్డ, మార్చి 8, ప్రభాతవార్తః** అహోబిలం పుణ్యక్షేత్రంలో వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి తప్ప టిడిపి ప్రభుత్వం చేసింది ఏమి లేదని ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం అహోబిలం బ్రహ్మోత్సవాల కార్యక్రమాలను వైసీపీ నాయకులతో ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అహోబిలలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలకు అంతులేకుండా పోయిందన్నారు. గత వారంలో స్థానిక ఎమ్మెల్యే వైసీపీ ప్రభుత్వం పూర్తిగా దోచుకుందని అహోబిలంకు ఏమైనా చేసింది వుందంటే ఆది నేనే చేశానని ఆమె మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. 2019 వరకు ఆమె మంత్రిగా ఉండి కనీసం అహోబిలానికి రోడ్డు కూడ వేసిన పాపాన పోలేదన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక అహోబిలానికి మేం వేశామని, అహోబిలం ఎంట్రెన్స్ నుండి ఉన్న సీసీ రోడ్డు కూడ మేం అధికారంలో ఉన్నప్పుడు వేసినవే అని ఆయన స్పష్టం చేశారు. అలాగే లోకల్‌గా సంబంధం లేని వ్యక్తి వచ్చి అహోబిలంలో కమిషన్లు ఇవ్వాలంటూ వేధిస్తున్నారని ఆరోపించారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అహోబిలం ప్రతిష్టకు భంగం కలిగించే పనులు ఏవరైనా చేస్తే సహించేది లేదని ఆయన తెలిపారు. అనంతరం వైసీపీ నాయకులు భూమా కిశోర్‌రెడ్డి మాట్లాడుతూ సనాతన ధర్మం అంటూ చెప్పుకొచ్చిన పవన్ కళ్యాణ్ అహోబిలం వైపు చూడ ఒకసారి ఏమి జరుగుతుందో మీకే తెలుస్తుందని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళాభున్నతికి పెద్దపీట వేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**- అన్నిరంగాల్లో మహిళలకు అవకాశాలు : జిల్లా కలెక్టరు,నంద్యాల ఎంపి**

**నంద్యాల, మార్చి 8, ప్రభాతవార్త ప్రతినిధి :** మహిళల అభ్యున్నతికి కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని కెఎల్ఆర్ ఫంక్షన్ హాలులో అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టరు మాట్లాడుతూ మహిళలు స్వయంశక్తితో ఎదగాలని, సాధికారికత దిశగా అడుగులు వేయాలని సూచించారు. 20వ శతాబ్దంలో పురుషులతో సమానంగా మహిళలకు సమానహక్కులు, వేతనాలు, తదితర ప్రపంచ పోరాటాల నేపథ్యంలో మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకొంటున్నామన్నారు. ప్రతి ఆడబిడ్డకు చదువు, గౌరవం, సమ అవకాశం, భద్రత, గౌరవప్రదమైన జీవితం అనే ఐదు అంశాలపై చర్చకు ఈ వేదిక ఉపయోగపడుతుందన్నారు. మహిళ అంటే ఓర్పు, సహనం, శక్తి నిబద్ధత, సామర్థ్యం, అంకితభావం, ఆత్మాభిమానం, ప్రేమ, బాధ్యత ఇవన్ని కలగలిపిన అందమైన వ్యక్తిత్వం కలిగిన మహిళలందరికి అంతర్జాతీయ శుభాకాంక్షలు తెలియజేశారు. బ్యాంకు లింకేజి క్రింద 6880 మహిళా సంఘాల సభ్యులకు 74.93కోట్ల రూపాయలను పంపిణీ చేస్తున్నామన్నారు. ఒపెన్ నెట్‌వర్క్ డిజిటల్ సర్వీసెస్ ద్వారా 2455మంది మహిళలు స్వయం ఆధారిత ఉపాధి ఉత్పత్తులను అందిస్తున్నామన్నారు. ఎంఎస్ఎంఈ 37మంది మహిళలకు గ్రౌండింగ్ యూనిట్లు, సిఎంఎజెఎవై క్రింద 69 మంది మహిళలకు ఉత్పత్తి యూనిట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మెప్మా ద్వారా 6,100 మంది మహిళలకు బ్యాంకులింకేజి రుణాలు, నేషనల్ అప్రెంటిషిప్ ట్రైనింగ్ స్కీం క్రింద 2069 మంది మహిళలు లబ్దిపొందారన్నారు. మైనార్టీ వెనుబడిన తరగతుల సంక్షేమశాఖ ద్వారా 315 కుట్టుమిషన్లు, చదువుకుని ఖాళీగా ఉన్న మహిళలకు స్వయం ఉపాధికోసం 929 మందికి ఉపాధి పనులు కల్పించామని కలెక్టరు వివరించారు.

నంద్యాల ఎంపి బైరెడ్డిశబరి మాట్లాడుతూ ఎక్కడైతే మహిళలు గౌరవింపబడతారో ఆయా ప్రదేశాలల్లో దేవతలు ఉంటారన్న వివయాన్ని తెలియజే శారు. ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేసిన దేశం మన భారతదేశ మేనన్నారు. పిల్లలకు విలువతో కూడిన విద్యను అందించి ఆడపిల్లను ఆడపులిగా పెంచాలని ఎంపి కోరారు. అంతకు ముందు ఆవరణంలో ఏర్పాటుచేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు, మహిళాసంఘాల చేతివృత్తుల వస్తువుల ప్రదర్శనశా లను కలెక్టరు ఎంపి, పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మహిళలు, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక , సాంప్రదాయ నృత్యాలు చూపరులను అలరించాయి. ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల వారు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జాయింటు కలెక్టరు విష్ణుచరణ్, యూనియన్ బా ంకు రీజినల్ మేనేజర్ నరసింహారావు, వివిధ సంఘాల మహిళా నాయకులు, తదితరుల పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతే తెదేపా ధ్యేయ-టిడిపి ఇన్‌చార్జి

**ఆలూరు,మార్చి 8,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ హాయాంలో మహిళల అభ్యున్నతే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయమని అలూరు తెదేపా ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ అన్నారు. శనివారం స్తానిక పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతు ప్రపంచ మహిళా దినోత్సవం సంధర్భంగా 710 స్వయం సహాయక సంఘాలకు పావలా వడ్డీ ద్వారా 4కోట్ల,35 లక్షల,91 వేలు మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దే అన్నారు. అలాగే అలూరు మండలంలోని పొదుపు సంఘం మహిళలకు మరియు కస్తూరిబాయ్ మహిళా నాయకురాలు అందరికి శాలువలు కప్పి పూలదండలతో సన్మానం చేసి స్వీట్లను పంపిణి శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు పాలనలో మహిళలకు గౌరవ మర్యాదలతో పాటుగా వారి ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటు ఇస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో మహిళలపై అఘాయిత్యాలు, ధౌర్జాన్యాలు ఎలా జరిగాయో ప్రతి ఒక్కరికి తెలుసునని అలాంటి వాటికి స్వస్థి పలికి నవసమాజ నిర్మాణంలో మహిళా సాధికారతకు అడుగులు వేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, బీవీజి టీం అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**కర్నూలు హాస్పిటల్, మార్చి 8, ప్రభాతవార్తః** ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఏపీ నర్సెస్ అసోపియేషన్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, గెస్ట్ అఫ్ హనర్‌గా డిప్యూటి కలెక్టర్ సింధు సుబ్రమణ్యం, స్పెషల్ ఛీఫ్ గెస్ట్‌గా రిటైర్డు నర్సింగ్ సూపరింటెండెంట్ గంగరత్నమ్మ ప్రత్యేక అతిథులుగా గ్రేడ్-1 నర్సింగ్ నర్సింగ్ సూపరింటెండెంట్ సావిత్రిబాయి, గ్రేడ్-2 నర్సింగ్ సూపరింటెండెంట్‌లు విమలమ్మ, రాజ్యలక్ష్మి, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ మంజుల రాణి, ప్రభుత్వ స్కూల్ అఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ వినోదినిలు హాజరయ్యారు. ఈసందర్భంగా అతిధులు మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నారని మహిళా సాధికారతకు మార్పు కుటుంబంతోనే మొదలు అవుతుందన్నారు. ఈవేడుకల్లో క్రీడల్లో గెలుపొందిన హెడ్ నర్సులకి, స్టాఫ్‌నర్సులకు బహుమతులు అందజేశారు.

# కోవెలకుంట్ల-కోఆపరేటివ్ బ్యాంకలో.. ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**కోవెలకుంట్ల,మార్చి 8,ప్రభాతవార్త**

మహిళలు అదిరిస్తే అత్తారింటికి కిరీటములాగా వెలుగునిస్తు అనుకువగా ఉంటే అమ్మలా అదరిస్తారని అగ్రహిస్తే,,, అవుతారని రాష్ట్రరోడ్డు భవనాలు,పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖా మాత్యులు సతీమణి బిసిఇందిరారెడ్డి అన్నారు. జాతీయ మహిళా దినోత్సవమును పురస్కరించుకుని స్థానిక కోవెలకుంట్ల కోఅపరేటివ్ బ్యాంకు చైర్మన్ సముద్రాల శ్రీనివాసులు అధ్యర్యంలో జాతీమ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భముగా ముందుగా బ్యాంకుకు సంబందించిన మహా సభ సిఈఓ కృష్ణమూర్తి అధ్యక్షతను నిర్వహించారు. అనంతరముఅక్కడే ఉన్న వాసవీ కళ్యాణ మండపములో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు బిజి ఇందిరారెడ్డి హజరు కాగా అమేకు అర్యవైశ్యుల మహిళలు పుష్పగుచ్చాలు ఇచ్చి ఘనంగా అహ్వానించారు.అనంతరము చైర్మన్ సముద్రాల శ్రీనివాసులు అధ్యక్షతన మహిళా దినోత్సవ సమావేషము నిర్వహించారు. అంతకు

మునును చిన్నారులు చేపసిన నృత్యప్రదక్షణ అందరినీ అకట్టుకుంది. అనంతరము సభలో బిసి ఇందిరారెడ్డి మాట్లాడుతూ పుట్టినింటా ఎంతో అల్లారు ముద్దుగా పెరిగిన అడపిల్ల అన్నింటిని వదిలి మెట్టినింటికి వస్తుందని చెప్పారు. అక్కడ వారి పద్దులు ఇతర వాటిని అధ్యనము చేసుకోవడానికి కొంత సమయంలో పట్టుతుందని అన్నారు.అలాగే మెట్టి నింటికి వచ్చిన కోడలును అత్తలా వ్యవహరించే స్త్రీ తన సొంత కూతురులాగా చూసకుంటూ కోడళు అనుకువగా ఉంటే మెట్టినింటికి కిరీటము పెట్టుతుందని అలా కాకుండా వేరే విదముగా చూస్తే పరిస్థితులు తారుమారు అవుతామని అన్నారు. నేటి సమాజములో స్త్రీలు కూడా అన్ని రంగాల్లో ముందున్నారని చెప్పారు. ముఖ్యంగ రాజకీయల్లో కూడా రానిస్తున్నారని చెప్పారు. ఒక జాన్సీ లక్ష్మిబాయ్, సరోజినీనీయుడు, ఇందిరాగాందీ, ఇలా చెపుకుంటు పోతే స్త్రీలు కూడా పురుషులకు ఏ మాత్రము తీసి పోరన్నారు. అడపిల్ల అమ్మాయి,. అటు తర్వాత బార్య, అటుతర్వాత అమ్మ, అటుతర్వాత అత్తా, చివరిగా అవ్వ ఇలా స్త్రీ మూర్తి ఎన్ని అవతారాలు ఎత్తుతుంతో అది ఒక్క స్త్రీ మూర్తికే సాధ్యమని చెప్పారు.స్త్రీలు లేని ఈ సృష్టి లేదని అందుకే అడదే అన్నింటికి అదారమన్నారు. ఈకార్యక్రమంలో బ్యాంకు ఉపాధ్యక్షులుతాళ్లపల్లె వేణుగోపాలకృష్ణ,సిఈఓ కృష్ణమూర్తి, డైరెక్టరు చంద్రశేఖరు, ఇనుక్యాల ప్రసాదు,కాల్వ నాగేశ్వరరావు, అర్యవైశ్యమహిళలు, అలాగే వెలుగు ఎపియం చంద్రశేఖరు, కృష్ణగోపాల్, రవికుమారు, పొదుపు పొదుపు మహిళలు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**: ఎంపీపీ నూర్జహాన్ బిజెపి మండల కన్వీనర్ సుధా**

**హుళగుంద మార్చి8 ప్రభాతవార్త :** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీపీ నూర్జహాన్ బిజెపి మండల కన్వీనర్ సుధా పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ అన్నారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక సచివాలయం1 నందు ఎంపీపీ నూర్జహాన్ బి, వైస్ ఎంపీపీ ఎస్ గాదెమ్మ, బిజెపి మండల అధ్యక్షురాలు ఈ. సుధ ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్ గౌడ్ మరియు ఇతర సచివాలయ సిబ్బంది మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి పొదుపు మహిళలకు ఘనంగా సత్కరించారు. అలాగే మహిళలు అన్ని రంగాలలో రాణించాలని కోరారు. ప్రస్తుతం మహిళలకు ప్రభుత్వం కూడా అన్ని రంగాలలో ముందుకు వచ్చేలా చర్యలు చేపడుతోందని మహిళా సాధికారత కోసం ఎన్నో అభివృద్ధి పథకాలను సైతం ప్రవేశపెడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, బిజెపి నాయకులు ప్రసాద్, పొదుపు మహిళలు తదితరులు పాల్గొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందజే తప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక కేజీబీవీ పాఠశాలలో మండల ఎస్సై బాల నరసింహులు విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక తనుజ మెమోరియల్ డిగ్రీ కళాశాల మరియు కస్తూరిబా గాంధీ పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించామని అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలంటే ముందుగా మంచి విద్యాభ్యాసం సమాజం పట్ల సత్పవర్తన పెద్దలపట్ల గౌరవం తదితర విషయాలను అలవర్చుకోవాలని వాటి ద్వారా మహిళలు అభివృద్ధి పథంలో నడవవచ్చునని ఆశించారు. అలాగే పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.విద్యార్థులు ఆడి పాడిన పాటలు డ్యాన్సులను చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ పాఠశాల ఉపాధ్యాయినీలు,తనూజ మెమోరియల్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు నసీమా, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పారిశుధ్య పనులు..

**: పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడుకు ధన్యవాదాలు తెలిపిన 4 వ వార్డు యువకులు..**

**హుళగుంద మార్చి8 ప్రభాతవార్త :** హోళగుంద మండల కేంద్రంలోని ఆయా కాలనీలతో పాటు స్థానిక 4 వ వార్డులో సర్పంచ్ చలువాది.రంగమ్మ ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్, సిబ్బందితో ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపట్టారు.4 వ వార్డులో ఉన్న ప్రభుత్వ స్థలంలో చెత్తా చెదారం వేస్తుండడంతో పరిసరాలు

అపరిశుభ్రంగా మారి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ ప్రభుత్వ స్థలంలో చెత్త పడేస్తుండడంతో దోమల బెడద అధికమవడంతో పాటు, దుర్వాసన వెదజల్లెది. పంచాయితీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ శనివారం జేసీబి, ట్రాక్టర్ వాహనంతో ఈ స్థలంలో ఉన్న చెత్తను డంపు యార్డుకు తరలించారు.ఈ సందర్భంగా సాగునీటి సంఘం అధ్యక్షులు బి.ఉస్మాన్, 4 వ వార్డు యువకులు మహమ్మద్, సద్దాం, హఫీజ్, తాహేర్, అబూబకర్, అతవుల్ల, పంచాయితి కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సదరు ప్రభుత్వ స్థలంలో చెత్తచెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లేదని, రంజాన్ మాసం కావడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారని అన్నారు. ఈ ప్రదేశంలో ఎవరు చెత్త వెయ్యకుండా తగిన చర్యలు తీసుకోవాలని,తద్వారా స్థానికులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని అన్నారు.

## అలరించిన వేషధారణాలు.

**హుళగుంద మార్చి8 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో విరక్త మఠం పరిసర ప్రాంతాలకు చెందిన పెద్దలు,యువకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కామన్న వేడుకల్లో భాగంగా రెండవ రోజు అయిన శనివారం మగవాళ్ళు వేసిన మహిళల వేషాలు ప్రజలను ఎంతగానో

ఆకట్టుకున్నాయి.అనేక రకాల హాస్య సన్నివేశాలను ప్రదర్శిస్తూ కుట్టిదరే కొట్టమ్మ.....అంటూ నృత్యాలు చేశారు.అలాగే నేడు తండా వారి వేషధారణ వేయనున్నారు. ఈ కామన్న వేడుకలు కొన్ని సంవత్సరాల నుండి గ్రామ ప్రజలను అకట్టుకుంటున్నాయని గ్రామస్తులు తెలిపారు

## మహిళా అభివృద్ధే దేశాభివృద్ధి

**: చిప్పగిరి సర్పంచ్ దాసరి గోవిందరాజులు**

**చిప్పగిరి, మార్చి, 08, ప్రభాతవార్త :** మహిళా అభివృద్ధి దేశాభివృద్ధిలో చిప్పగిరి గ్రామ సర్పంచ్ దాసరి గోవిందరాజులు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన చిప్పగిరి లో సచివాలయ మహిళ ఉద్యోగులు, పొదుపు మహిళలు తో కలిసి, అంతర్జాతీయమహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దాసరి గోవిందరాజులు మాట్లాడుతూ, మహిళలు విద్యా వైద్య ఆర్థిక రాజకీయ రంగాలలో రాణించినప్పుడు దేశం అభివృద్ధి చెందుతుంది అన్నారు. మహిళలు పురుషులతో సమానంగా రాజకీయ ప్రజాప్రతినిధులుగా ఎన్నిక కావడం సంతోషకరమన్నారు. అదేవిధంగా అన్ని రంగాలలో రాణించాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ మహిళలు, పొదుపు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో మృతిచెందిన వెల్దుర్తి వాసి

**వెల్దుర్తి,మార్చి8,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణానికి చెందిన ఎల్లమ్మ ఆలయ పూజారి గురుస్వామి కుమారుడు యల్లమద్దిలేటి(47) చిన్నటేకూరు సమీపంలోని జాతీయరహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు.ఇతను పనినిమిత్తం తన ద్విచక్ర వాహనంపై కర్నూలుకు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం.ఈ ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.విషయం తెలుసుకున్న కుమారుడు మృతదేహంపై పడి నాన్న లే నాన్నా అంటూ రోధిస్తున్న తీరు చూపరులకు కంట తడి పెట్టించింది.మృతుడు ఆలయంలో పూజారి,టైలరింగ్ పనిచేసుకొని జీవనం సాగించేవాడు.ఇతనికి భార్య ఒక కుమారుడు,ఒక కుమార్తె ఉన్నారు.ఈ ప్రమాదంపై ఉలిందకొండ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

## విద్యతోనే బాలికల అభివృద్ధి

**– టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్**

**ఆలూరు రూరల్, మార్చి8, ప్రభాతవార్త:** ఆలూరు పట్టణంలో శనివారం కేజీబీవీ పాఠశాలలో మహిళల దినోత్సవం సందర్భంగా 40 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులను టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్ పంపిణీ చేశారు. పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నతస్థాయికి ఎదగాలని అందుకోసం కష్టపడి చదవాలన్నారు. విద్యతోనే బాలికల అభివృద్ధి సాధ్యమని వైకుంఠం శివప్రసాద్ అన్నారు. ఎస్వో సుహాసిని, టీడీపీ నాయకులు కృష్ణయ్యయాదవ్, రహిమాన్, విశ్వతేజ పాల్గొన్నారు.

## రక్తదానం అందించిన చిరు అభిమానులు

**గూడూరు,మార్చి 8, ప్రభాతవార్త ః** గూడూరు పట్టణానికి చెందిన చిరు అభిమాని భాషకు రక్తహీనతతో అనారోగ్యంతో వైద్యం గత పది రోజుల నుంచి వైద్య కేంద్రంలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న గూడూరు పట్టణ చిరు అభిమానులు రక్తదానం ఇచ్చేందుకు ముందుకొచ్చారు. ఈ మేరకు గూడూరు మండలం పెంచికల పాడులో ఉన్న ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భాషకు చిరు అభిమాని రేపల్లే చందు రక్త దానం అందించి ఔదార్యాన్ని ప్రదర్శించుకున్నారు. ఇప్పటికే చిరు అభిమాని అయిన రేపల్లే చందు 9 సార్లు రక్త దానం అందించినట్లు అభిమాన సంఘం తెలిపింది. ఈ కార్యక్రమంలో చిరు అభిమానులు కె.రవి,ప్రతాప్,ఆర్.ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**– దేవనకొండ పీహెచ్‌సీలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**

**దేవనకొండ, మార్చి08, ప్రభాతవార్త;** మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే అభివృద్ధి సాధ్య పడుతుందని జిల్లా అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌ఓ భాస్కర్, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘురామిరెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం దేవనకొండలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారులు అరుణజ్యోతి, విజయ్‌కుమార్, కళ్యణ్, వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌ఓ భాస్కర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడం ఒక శుభ పరిణామమని చెప్పారు. ఆరోగ్యశాఖలో 80 శాతం మంది మహిళలే విధులు నిర్వహిస్తున్నారన్నారు. పురుషుల సంఖ్య తక్కువగా ఉందని తెలిపారు. మహిళల ప్రాముఖ్యత గురించి వక్తలు మాట్లాడుతూ స్త్రీ లేకపోతే జననం లేదని, స్త్రీ లేకపోతే గమనం లేదని, స్త్రీ లేకపోతే ఈ సృష్టే లేదన్నారు. స్త్రీ ఒక తల్లిగా, ఒక చెల్లిగా, సోదరిగా, ఒక భార్యగా ఎన్నో రూపాల్లో అవతరించి ప్రపంచానికి ఒక వెలుగు తెచ్చిందన్నారు. కావునా అటువంటి స్త్రీ మూర్తులను మనం ఎల్లప్పుడూ గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి, సూపర్‌వైజర్లు రంగస్వామి, హనుమంతమ్మ, మద్దిలేటి, జయలక్ష్మి, ఆస్పత్రి సిబ్బంది, మిడ్‌లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాల్మీకి ఉద్యోగుల ఆధ్వర్యంలో మహిళలకు సన్మానం

**– మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి**

**ఆదోనిటౌన్, మార్చి08, ప్రభాతవార్త;** కర్నూలు జిల్లా వాల్మీకి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శనివారం ఆదోనిలో జరిగిన ఆత్మీయ సమావేశంలో మహిళలకు శాలువాలు, పూలమాలలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ వాల్మీకులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఎస్టీ రిజర్వేషన్‌లు తిరిగి పునరుద్ధరించాలన్నారు. వెనుకబడిన వాల్మీకుల జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. ఇందుకోసం వాల్మీకిజాతి ప్రజలు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక వాల్మీకి ఉద్యోగ మహిళలు అయిన డిగ్రీ లెక్చరర్ సుశీల, పాఠశాల సహాయకులు భవానీ, ఉపాధ్యాయురాలు అనురాధ, కళ్యాణిదేవిలను ఘనంగా సన్మానించారు. మహిళలు కూడా ఒక ఉద్యమశక్తిగా తయారై జాతి కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా వాల్మీకి ఉద్యోగ సంఘం నాయకులు బాల వెంకటేష్, ముక్కరన్న, నీలకంఠంనాయుడు, లక్ష్మీనారాయణ, నరసయ్య, లక్ష్మికాంత్, సత్యన్న, రమేష్‌నాయుడు, సుధాకర్‌బాబు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కప్పట్రాళ్ల మహిళలు దేశానికే ఆదర్శమవ్వాలి

**– ఏపీ ఈగల్ అధిపతి అధికారి ఆకె రవికృష్ణ పిలుపు**

**దేవనకొండ, మార్చి08, ప్రభాతవార్త;** కప్పట్రాళ్ల మహిళలు దేశానికే ఆదర్శమవ్వాలని ఏపీ ఈగల్ అధిపతి అధికారి ఆకె రవికృష్ణ పిలుపునిచ్చారు. మండలంలోని కప్పట్రాళ్ల గ్రామంలోని తానా శ్రీ శక్తి భవనంలో సే ట్రీస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఈగల్ అధిపతి ఆకె రవికృష్ణ గ్రామాన్ని దత్తత తీసుకుని పది సంవత్సరాలు పూర్తి అయ్యింది. మొదట్లో ఒకటి, రెండుగా ఉన్న పొదుపు సంగాలు నేడు వంద సంఘాలుగా ఏర్పడ్డాయని, వెయ్యి మంది మహిళలు సభ్యులుగా ఉన్నారన్నారు. ఈ సందర్భంగా వర్చువల్‌గా ఐజీ ఆకె రవికృష్ణ మహిళలతో మాట్లాడారు. కప్పట్రాళ్ల గ్రామ పొదుపు మహిళలు ఆర్థికంగా బలోపేతమై దేశానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రతి ఒక కుటుంబంలో రెండు నుంచి మూడు జీవనోపాదులు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి తల్లి పిల్లలను బాగా చదివించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆకె రవికృష్ణ సతీమణి ఆకే పార్వతీదేవి మాట్లాడుతూ మహిళలు స్వయంశక్తితో ఎదిగి వారి కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసుకోవాలన్నారు. గ్రామంలో ఉన్న ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ద్వారా రునాలు పొంది అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం ఏపీజీబీ బ్యాంకు ద్వారా రూ.50 లక్షలు మరియు గ్రామజ్యోతి మహిళా నిధి ద్వారా రూ.5 లక్షలు రుణణలు 10 సంఘాలకు చెక్కుల ద్వారా మంజూరు చేశారన్నారు. ఈ సందర్భంగా మహిళలు కేకు కట్ చేసి ఒకరికిఒకరు స్వీట్లు పంచుకుని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీజీబీ మేనేజర్ బాలాజీనాయక్, సే ట్రీస్ ప్రోగ్రామ్ మేనేజర్‌బి.నారాయణ, సే ట్రీస్ సిబ్బంది వి.సుంకన్న, కె.మద్దయ్య, గ్రామాఖ్య సంఘం లీడర్లు విజి భవానీ, హనుమంతమ్మ, ఫకృబి, రాములమ్మ, సిబ్బంది సరిత, రాజేశ్వరి, ఫర్జానా, మహిళలు పాల్గొన్నారు.

## మహిళా ఒలంపియన్లను స్ఫూర్తిగా తీసుకోండి

**కర్నూలు హాస్పిటల్, మార్చి 8, ప్రభాతవార్తః** మహిళలు అన్నిరంగాల్లో రాణించడానికి మహిళా ఒలంపియన్లను స్ఫూర్తిగా తీసుకోవాలని మాజీ కార్పొరేటర్, రగ్బీ అసోసియేషన్ అధ్యక్షులు గుడిపల్లి సురేందర్ అన్నారు. శనివారం జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్థికసహాయంతో బి క్యాంపు క్రీడా మైదానంలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో డిఎన్డివో భూపతిరావు పాల్గొన్నారు. అంతర్జాతీయ క్రీడల్లో రాణించిన పి టి ఉష, కరణం మల్లేశ్వరీ, పివి సింధు, సైనా నెహవాల్ నేటి మధుబాకర్ జ్యోతి ఎర్రజి లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన కోరారు. మహిళలు క్రీడారంగంలో రాణించాలని ఇటువంటి ప్రొగ్రామ్‌లు ఏర్పాటుచేసినట్లు ఆయన వివరించారు. ఈసందర ్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా రగ్బీ అసోసియేషన్ కార్యదర్శి రామాంజనేయులు, క్రీడా సంఘం ప్రతినిధులు పి సువర్ణ, సుధీర్, చిన్న, శంకన్నా, పరుశురాముడు తదితరులు పాల్గొన్నారు.

## కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే ఉజ్వల భవిషత్తు

**ఆలూరు,మార్చి 8,ప్రభాతవార్త:**

విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉజ్వల భవిషత్తు సాధ్యమవుతుందని ఏపి తెదేపా రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ అన్నారు.శనివారం పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీలకు పరీక్షా ప్యాడ్లను ఆయన అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు 10వ తరగతి విద్యార్థులు పరీక్షలంటే భయపడకుండా భాధ్యతగా పరీక్షలను రాయాలని, భయపడవద్దని ఆయన సూచించారు. పరీక్షలలో మంచి ర్యాంకులు సాధించి తమ తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తెదేపా నాయకకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సుంకులమ్మవ్వ పరమేశ్వరి వార్షికోత్సవం

**ఆలూరు రూరల్, మార్చి8, ప్రభాతవార్త:** ఆలూరు పట్టణంలోని కోటవీధిలో వేలసిన సుంకులమ్మవ్వ పరమేశ్వరి ఎనిమిదవ వార్షికోత్సవం నేడు ఆదివారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం నుండి అమ్మవారికి విశేష పూజలతోపాటు అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చనలతోపాటు అమ్మవారికి పెరుగన్నంతో నైవేద్యం సమర్పించాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే ఆలూరు పట్టణ ప్రజలతోపాటు చుట్టుపక్కల ఉండే గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని అలాగే మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ సభ్ యలు తెలియజేశారు. ఈ వార్షికోత్సవంలో భక్తులతోపాటు ప్రజల పాల్గొని అమ్మవారి కృపకుపాత్రులు కావాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రామాంజనేయులు, నరేష్, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## దుర్గాభోగేశ్వరస్వామికి వెండి కవచం బహూకరణ

**గడివేముల, మార్చి08, ప్రభాతవార్త;** మండలంలోని గడిగరేవుల గ్రామంలో వెలిసిన శ్రీ దుర్గా భోగేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి జన్మ నక్షత్రం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శనివారంనాడు దుర్గా సమేత భోగేశ్వరస్వామికి నంద్యాలవాసులు ఉమామహేశ్వరరావు అండ్ లక్ష్మిభాయి జ్ఞాపకార్థంగా వారి కుమారుడు లీలాకుమార్ మరియు దివ్యాభాయి దంపతులు వెండి కవచాన్ని అందించారు. ఈ మేరకు శనివారం 1.750 గ్రాములు (రూ.2.50 లక్షలు విలువ గల) వెండి కవచాన్ని అందించినట్లు చెప్పారు. దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రామానుజన్, ఆలయ పర్యవేక్షణ ఆఫీసర్ హరిశ్చంద్రరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు శ్యాంసుందర్‌శర్మ, గిరిధర్‌శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యలకు పరిస్కార మార్గం రాజీమార్గమే రాజమార్గం

**నంద్యాల, మార్చి 8,ప్రభాతవార్తప్రతినిధి**

మానవుడు చంద్రబమండలమును డాటుతున్న తరుణంలో కూడా కక్షలు కార్పన్యాలంటు నిత్యము వత్తిడితో జీవించుకుంటు జీవితము అంతా ఎపుడు సమస్యలతో సతమతము అవ్వడము కంటే రాజీ పడి జీవించడములో ఉన్న అనందము ఎక్కడ లేదని అందుకేకు సమస్యలకు రాజీ మార్గమే రాజమార్గమని నంద్యాల జిల్లా కోర్టు తర్డ్ అడిషనల్ జిల్లా జర్జిలు పి.వాసు, రాధరాణీలు కక్షీదారులకుసూచించారు.శనివారము జాతీయ మెగా లోక్‌అదాలత్ కార్యక్రమం నంద్యాల జిల్లా తర్డ్ కోర్టు నందు జిర్జిలు వాసు, రాదరాణిలు నిర్వహించారు ఇందులో 600 కేసులకు పరిస్కారముచూపించారు లోక్ అదాలత్ కోర్టుకు రాలేక పోయిన కొంత మంది కక్షీదారులతో జర్జి రాదరాణ పోన్‌లో వీడియో కాల్ మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకుని కేసులు పరిస్కరించారు.

## లోక్ అదాలత్ ద్వారా 57 కేసులు పరిష్కారం

**– ఎస్ఐ చంద్ర**

**హాలహర్వి, మార్చి08, ప్రభాతవార్త;** జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా హాలహర్వి పోలీస్‌స్టేషన్ పరిధిలో 57 కేసులు పరిష్కారమైనట్లు హాలహర్వి ఎస్ఐ చంద్ర తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆలూరు జూనియర్ సివిల్ కోర్టులో నిర్వహించిన మెగా లోక్ అదాలత్‌లో హాలహర్వి మండలం నుంచి ఐపీఎస్ సెక్షన్ కేసులు 38, పెట్టి కేసులు 19 పరిష్కారమయ్యా యన్నారు. ప్రజలు చిన్నచిన్న గొడవలు, ఘర్షణలు చేసుకుని ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ, పోలీస్ స్టేషన్‌ల చుట్టూ తిరిగి జీవితలను నాశనం చేసుకోవద్దని సూచించారు. సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుని, ప్రశాంతంగా జీవించాలన్నారు. ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం మెగా లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మెగా లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కరించుకుని ప్రశాంతంగా జీవించాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వీరారెడ్డి, పోలీసులు గోవర్ధన్, రంగనాయక్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కలిసికట్టుగా ఉండి గూడూరును అభివృద్ధిని సాధించుకుందాం

**– గ్రామస్థులతో ఐక్య వేదిక శిబిరం**

**గూడూరు,మార్చి 8, ప్రభాతవార్త ః** గూడూరు నగర పంచాయతీని అందరూ కలిసి కట్టుగా ఉండి అభివృద్ధిని సాధించుకుందామని పట్టణంలోని గ్రామస్థులంతా నిర్వహించుకున్న ఐక్య వేధికలో సమీక్షించుకున్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలంతా ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. రాజకీయాలకతీతంగా మనమంతా ఒకతాటిపై ఉండి గూడూరును అభివృద్ధిని సాధించుకోవాలన్నారు. ఈ మేరకు ఒక కమిటి కూడా ఏర్పాటు చేసుకోవాలనే విషయంపై చర్చించుకొని నగర అభివృద్ధి కమిటిని ఏర్పాటు చేసుకున్నారు. అనంతరం కమిటి సభ్యులంతా గూడూరులో నెలకొన్న ప్రధాన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం చేసుకోవాలన్నారు. అలాగే పట్టణంలో రోడ్డు వెడల్లు,తాహశీల్దార్ కార్యాలయంకు స్వంత భవనం ఏర్పాటు,ప్రజల తాగు నీటి ఎద్దడి సమస్యలున్నాయన్నారు. వీటి పరిష ్కరించుకునేందుకు గ్రామస్థులంతా కలిసి ముందుకొచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పట్టణంలోని మేధావులు,ఆయా రాజకీయ పార్టీల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిసాలిస్ దినోత్సవ వేడుకలు

**కోడుమూరు,మార్చి 8, ప్రభాతవార్త ః** స్థానిక ధీక్షా పా

# పుట్టపర్తి ఎంఎల్ఏ, నంద్యాల ఎంపిపై ఆగ్రహించిన గిరిజన సంఘ నాయకులు

**- ఇతర కులస్తులను ఎస్‌టి జాబితాలో చేరిస్తే సహించం - కులాల మధ్య చిచ్చుపెట్టడం సరికాదు**

**నంద్యాల, మార్చి 8, ప్రభాతవార్త ప్రతినిధి**

ఇతర కులస్తులను ఎస్‌టి బాబితాలో చేరిస్తే సహించేది లేదని, చేర్చేందుకు ప్రోత్సహిస్తున్న పుట్టపర్తి ఎంఎల్ఏ సింధూరరెడ్డి, అమిత్‌షాకు వినతిపత్రం అందించిన నంద్యాల ఎంపి బైరెడ్డి శబరిపై గిరిజనసంఘ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు నంద్యాల పట్టణంలోని ఎఐబిఎస్ కార్యాలయంలో శనివారం వివిధ గిరిజన సంఘాల నాయకులతో మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. ఎఐబిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.కె.బాలనాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజనులకు 7శాతం రిజర్వేషన్ మాత్రమే ఉందనే అంశం పుట్టపర్తి ఎంఎల్ఏ మరిచినట్లు ఉన్నారన్నారు. నేటికి గిరిజనులు అసౌకర్యాల నడుమ జనవాసాలకు దూరంగా జీవనం సాగిస్తున్నారన్నారు. విద్యనేర్చు కున్న వారు పట్టణాల్లో జీవనం సాగిస్తున్నారన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి 75సంవత్సరాలు గడిచినా గిరిజనతండాలు, గూడెంలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. అన్నివిధాల అభివృద్ధి చెందిన ఇతర కులాల వారిని గిరిజన జాబితాలో చేర్చడం అన్యాయమన్నారు. గత ప్రభుత్వం వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేరుస్తామంటే ఉద్యమాలు చేపట్టామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని వెనక్కు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. పుట్టపర్తి ఎంఎల్ఏ సింధూరరెడ్డి ఇతర కులస్తులను ఎస్‌టి జాబితాలో చేర్చాలని ప్రతిపాదన అసెంబ్లీలో ప్రస్తావించడం బాధాకరమన్నారు. రాయలసీమ ప్రాంతంలోని గిరిజనుల పరిస్థితిపై అసెంబ్లీలో మాట్లాడి ఉంటే బాగుండేందని ఆయన సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం రామచంద్రుడు, ఎఐబిఎస్ రాష్ట్రనాయకులు లీలావత్‌శంకర్‌నాయక్, దుమావత్‌స్వామి నాయక్, విక్రమ్‌సింహానాయక్ జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజునాయక్, నాసారిసుంకన్న, జిపిఎస్ కార్యదర్శి రవినాయక్, డిజిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మల్లేష్‌నాయక్, న్యాయవాది అశోక్‌నాయక్, నాగార్జున, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## క్రీడలు అభ్యసన సామర్థ్యాన్ని పెంచుతాయి

**కర్నూలు విద్య, మార్చి 8, ప్రభాతవార్తః** విజయం సాధించినప్పుడు వాటి ఫలితాన్ని ఎలా నిర్వహించాలని, వైఫల్యాలు ఏవిధంగా ఎదుర్కొవాలో క్రీడలు నేర్పిస్తాయని హైస్కూల్ ఆర్ అండ్ డి విభాగం నరేష్ ఈకిడ్స్ విభాగం ఆర్ అండ్ డి రూప్ కోస్ తెలిపారు. స్కూల్ ఏజిఎం రమేష్‌కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ఎల్కూరు బంగ్లా నారాయణ పాఠశాలలో శనివారం హైస్కూల్ విద్యార్థులకు నారాయణ ప్రీమియర్ లీగ్ పోటీలను స్వాగతోత్సవ నృత్యం అనంతరం అతిథుల చేతులమీదుగా క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడలు ప్రారంభించారు. అనంతరం అతిథులు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ నిరంతరం క్రీడల్లో పాల్గొనే వ్యక్తి శారీరక, మానసిక వృద్ధి చెందడమే కాకుండా ఆత్మవిశ్వాసం కలిగి ఉంటారన్నారు. క్రీడల్లో భాగస్వామ్యం అయినప్పుడే పిల్లలు చదువు వైపు ఆకర్షితులవుతారన్నారు. తేడా పోటీల్లో భాగంగా విద్యార్థులు మార్చిఫస్ట్ సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు అకట్టుకున్నాయి. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మెమోంటోస్, మెడల్స్ అతిథుల చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో క్లస్టర్ ప్రిన్సిపాల్ అన్వర్ బాష, రామాంజనేయులు, శ్రీనివాసరెడ్డి, స్కూల్ కో-ఆర్డినేటర్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో ముందంజలో : డాక్టర్ రవికృష్ణ

**- ఐఎంఏ అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కారాలు ప్రదానం**

**నంద్యాల టెక్నో, 08 మార్చి, ప్రభాతవార్త:** మహిళలు అన్ని రంగాలలో ఉన్నతస్థాయిలో రాణిస్తూ ముందంజలో ఉన్నారని ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో డాక్టర్ సి.మధుసూదన్‌రావు అధ్యక్షతన రామకృష్ణ పీజీ కళాశాల ఆడిటోరియంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. వివిధ రంగాల్లో రాణిస్తున్న రజియా సుల్తానా, డాక్టర్ శ్రీదేవి, విజయకుమారి, రత్నలక్ష్మి, వెంకటేశ్వరిలను ముఖ్యఅతిథులుగా పాల్గొన్న డాక్టర్ జి.రవికృష్ణ, డా.జి.రామకృష్ణారెడ్డిలు ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా పురస్కార గ్రహీతలు మాట్లాడుతూ సత్వర కార్యాచరణ ద్వారా మహిళల సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యఅతిథులు మాట్లాడుతూ మహిళల అభివృద్ధితో పాటు మహిళల రక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. ఈకార్యక్రమంలో వైద్యులు సహదేవుడు, పనిల్, లక్ష్మీప్రసన్న, వసుధ, హరిత, అనూష, సుసుమ, శైలజ, కార్తీకి, సత్యశివసుందరి, నాగరేఖ, లలిత, శిల్పా, ఆరీఫాభాను, తనూజ, శశికిరణ్ పాల్గొన్నారు.

## పేద ముస్లిం మహిళలకు చీరలు పంపిణి

**కర్నూలు హాస్పిటల్, మార్చి 8, ప్రభాతవార్తః** అంతర్జాతీయ మహిళా దినోత్సవం మరియు పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని అఖీల భారత బీసీ రిజర్వేషన్‌పోరాట సమితి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు చంద్రకళా బాయ్ చీరలు పంపిణి చేశారు. కార్యక్రమానికి అఖీల భారత బీసీ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మికాంతయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. చంద్రకళా బాయ్ మాట్లాడుతూ కష్టపడి పనిచేసే మహిళలను గుర్తించి వారికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని ఆమె తెలిపారు. ఈసందర్భంగా చంద్రకళా బాయ్‌ని బీసీ సంఘాల అధ్యర్యంలో సన్మానించారు.

## నోటి ఆరోగ్య పరీక్షకు క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

**ఆళ్లగడ్డ, మార్చి 8, ప్రభాతవార్తః** దశాబ్దకాలంగా దంతాల సెన్సిబిలిటిని ముందుగానే గుర్తించుకునే సాధికారత కల్పిస్తు చిల్ టెస్ట్‌ల ద్వారా దేశవ్యాప్తంగా సెన్సోడైన్ నిర్వహిస్తోందని ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా.ఆశోక్ దోబ్లే తెలిపారు. ప్రజలు తమ నోటి ఆరోగ్యం వైపు అడుగు వేయమని ప్రొత్సహించడమే తమ అంతిమ లక్ష్యమన్నారు. వరల్డ్ ఓవర్ హెల్త్ పేరిట ఉచిత డిజిటల్ దంత పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని దేశ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నోటీ ఆరోగ్య పరీక్షకు క్యూఆర్ కోడ్ స్కాన్‌చేసి ఉచిత డిజిటల్ దంత పరీక్షలను ఎక్కువ మందికి అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈనెల 20 ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం సమీపిస్తున్న తరుణంలో సెన్సోడైన్ తన ప్రయత్నంలో భాగంగా అవగాహన సాంకేతికత అందుబాటును ఏకీకృతం చేస్తు పెద్ద ఉద్యమానికి వేదికను ఏర్పాటు చేస్తుందన్నారు. భవిష్యత్తులోను మల్టీమీడియా వ్యూహాన్ని సక్రీయం చేస్తుందని తద్వారా దేశ ప్రజలు తమ నోటి ఆరోగ్యం కోసం మొదటి అడుగు వేయాలని ప్రొత్సాహాన్ని అందిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

**- సూపరింటెండెంట్ డా.సూజాత**

**ఆళ్లగడ్డ, మార్చి 8, ప్రభాతవార్తః** మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డా.సుజాత తెలిపారు. శనివారం ప్రభుత్వాసుపత్రిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు సూపరింటెండెంట్ డా.సుజాత ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా డా.సుజాత మాట్లాడుతూ తమ ఆసుపత్రి సిబ్బందికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తమ ఆసుపత్రిలో నిత్యం ఎందరో మహిళలకు చిన్నపిల్లలు మొదలుకొని వృద్ధుల వరకు తమ సిబ్బంది సేవలు అందిస్తున్నారని తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా తమ సిబ్బందితో కలిసి మహిళా దినోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిశోర్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ప్రతిరంగంలో ముందుండాలి

**-మార్కెట్ కమిటీ కార్యదర్శి ఆర్ జయలక్ష్మీ**

**కల్లూరు, మార్చి 8, ప్రభాతవార్తః** మహిళలు ప్రతిరంగంలో ముందుం డాలని మార్కెట్ కమిటీ కార్యదర్శి ఆర్ జయలక్ష్మి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మార్కెట్‌యార్డులో పనిచేయుచున్న మహిళా కార్మికులకు ఆటల పోటీలు నిర్వహించి మహిళలు ప్రతిరంగంలో ముందుండి రాణించాలన్నారు. ఎలాంటి సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి జయలక్ష్మి, సిపిఎం నాయకులు నిర్మలమ్మ, రాముడు, హమాలీలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మార్కెట్‌యార్డు నందు 2024ం25 సంవత్సరంనకు కమిషనర్ మరియు వ్యవసాయ మార్కెట్ సంచాలకులు కర్నూలు మార్కెట్‌యార్డుకు నిర్దేశించిన మార్కెట్ ఫీజు లక్ష్యం రూ.760 లక్షలను మార్కెట్‌యార్డు సిబ్బంది రూ.763 లక్షలు లక్ష్యాన్ని అధిగమించి నందుకు మార్కెట్‌యార్డు సిబ్బంది అందరికి కార్యదర్శి ఆర్ జయలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ సెక్రెటరీ వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్, మార్కెట్‌యార్డు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ అనే పదానికి వన్నెతెచ్చిన పొదుపు మహిళలు..

**మిడుతూరు మార్చి 8 ప్రభాతవార్త:** అమ్మ అనే పదానికి వేరే పదం ఎంత చెప్పినా తక్కువే కానీ ఆ అమ్మా అనే పదానికి మరింత వన్నె తెచ్చింది పొదుపు మహిళలు ,ఎందుకంటే సాంప్రదాయం ముసుగులో మహిళలు కడప దాటి బయటికి రావాలంటే ఎన్నో నిబంధనలు ఉండేవి కానీ నేడు మండల పొదుపు మహిళా సంఘాలు ఏర్పడ్డాక మహిళలు స్వతంత్రంగా జీవించడం ఎలా అని నడిచి రుజువు చేశారు. ముఖ్యంగా పొదుపు మహిళలు ఆర్థికంగా ఎదుగుతూ తమ కుటుంబాలను ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా నడుచుకుంటూ, విదేశాలకు సైతం వెళ్లి మహిళల ఖ్యాతిని ప్రచారం చేస్తూ తమ కుటుంబాలకు ఆసరాగా ఉంటూ, కష్టపడి పొదుపు చేస్తే ఫలితం దక్కుతుందనే నమ్మకాన్ని కలిగించిన అమ్మలు పొదుపు మహిళలు. మిడుతూరు మండల ఐక్య సంఘం భవనంలో ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా భారీ కార్యక్రమం జరిగింది. ఏ పి ఎం సుబ్బయ్య, సి సి లు, పొదుపు సిబ్బంది మహిళలు కలసి ,పొదుపు సంఘాలు ఎదుగుదలకు సహకరించిన ,తమ అనుభవాలను పంచిన వివిధ పదవులను చేపట్టిన పొదుపు మహిళలను, సర్పంచులుగా బాధ్యతలు కొనసాగిస్తున్న మహిళలను దృశ్యాలువా కప్పి పూలమాలలతో గౌరవప్రదంగా సన్మానించారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి మాట్లాడుతూ అమ్మ అనే పదం ఎంతో తీయనిదని దీనికి మరో పదం సాటి లేదన్నారు. మహిళలను గౌరవిస్తే తమ కుటుంబాలు ను గౌరవించినట్లు ఉంటుందని వారి ప్రోత్సాహం లేనిదే జీవితంలో ఏదీ సాధించలేమన్నారు. అమ్మ మాట వినని వారు ఎప్పుడూ ఎదగలేరని ఉన్న అమ్మను, తల్లి లాంటి మహిళలను బాగా చూసుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని వాళ్ళను గౌరవించడం మాటల్లోనే కాకుండా, ఎవరి పరిధిలో వారు వారికి చేదోడుగా ఉంటూ మేమున్నామని ధైర్యం మహిళలకు కల్పించి భరోసా ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. మహిళల ఖ్యాతిని గురించి పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు జయ లక్ష్మమ్మ, ఇందిరమ్మ, మరియమ్మ, సామాజిక ఆరోగ్య అభివృద్ధి కమిటీ సభ్యుడు వంగాల శివరామిరెడ్డి, సర్వోత్తమ రెడ్డి, మనోహర రెడ్డి, నరసింహులు గౌడ్, సీసీలు, పొదుపు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకుందాం

**- జైభీం ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు చిక్కంజానయ్య మాదిగ**

**మంత్రాలయం,మార్చి 8,ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజకవర్గంలోని ప్రజలందరూ ఈనెల 14వ తారీఖున భారత రాజ్యాంగ రచయిత డా.బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకుందామని జైభీం ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కంజానయ్య మాదిగ,గర్జి హనుమన్నలు శనివారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి సందర్భంగా కర్రసాము,పల్టీలు,కోలాటాలు,జనపద గేయాలు,సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. కౌతాళం,కోసిగి,పెద్దకడబూరు,మంత్రాలయం తదితర నాలుగు మండలాలనుండి అధిక సంఖ్యలో ప్రజలు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రత్నం మాదిగ,సంగటి యోహాను,అనిల్ కుమార్,మారెప్ప,నాగేంద్ర,గోపాల్,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**మంత్రాలయం,మార్చి 8,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి ఆదేశాల మేరకు సోదరులు రఘునాథ్‌రెడ్డి,రామకృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ముందుగా మహిళలకు దుశ్శాలువా,పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. అనంతరం స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మహిళలకు విద్య,ఉద్యోగం,రాజకీయం తదితర అంశాల్లో రిజర్వేషన్లు కల్పించామన్నారు. మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్‌లను అందిస్తున్నామన్నారు. ఎన్‌టిఆర్ భరోసా పింఛన్‌లు,అంగన్‌వాడిలు ఏర్పాటు చేశామన్నారు. మహిళల భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బసలదొడ్డి ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో బిజెపి ముందుంటుంది

**- జిల్లా అధ్యక్షులు రామకృష్ణ,డివిజన్ అధ్యక్షులు పురుషోత్తంరెడ్డి**

**- బిజెపి జిల్లా అధ్యక్షుడికి ఘనసన్మానం**

**మంత్రాలయం,మార్చి 8,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో బిజెపి పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని బిజెపి జిల్లా అధ్యక్షులు అక్కంతోటి రామకృష్ణ,డివిజన్ అధ్యక్షులు పురుషోత్తంరెడ్డిలు అన్నారు. శనివారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో బిజెపి పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి,జనసేన.టిడిపి కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. బిజెపి పార్టీ బలోపేతానికి గ్రామస్థాయినుండి జిల్లాస్థాయివరకు ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు అమర్నిషలు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావాలన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రం అనేక రంగాల్లో వెనుకబడిందన్నారు. జిల్లా మరియు మండలాల్లో బిజెపి నాయకులకు,కార్యకర్తలకు,ప్రజలకు ఏవైనా సమస్యలుంటే మా దృష్టికి తీసుకురావాలన్నారు. సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషిచేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ,పురుషోత్తంరెడ్డిని గజమాలతో ఘనంగా సన్మానించారు. మహిళా దినోత్సవం సందర్భంగా పలువురు మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సత్యనారాయణరెడ్డి,కౌతాళం అధ్యక్షులు వెంకన్న.కోసిగి అధ్యక్షులు రాముడు అధిక సంఖ్యలో కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**ఆళ్లగడ్డ, మార్చి 8, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ పట్టణం కడప రోడ్డులోని మహాలక్ష్మీ ఫంక్షన్ హాల్ నందు అంతర్జాతీయమహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ఆళ్లగడ్డ డిఎస్పీ ప్రమోద్, సైకాలజిస్టు తిరుపతి ఐఐటి నీరజ, టౌన్ ఎస్ఐ షేక్ నగినా, అవుస్మ ఆళ్లగడ్డ నియోజకవర్గ అధ్యక్షులు టి అమీర్ బాష, బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఫీర్‌దోస్ అంజుమ్, వైస్ ప్రిన్సిపాల్ శారా మేరీ విజయ్ కుమారి, వృక్షయజ్ఞం సేవ కమిటీ అధ్యక్షురాలు లావణ్యలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ భారతదేశంలో మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నారని మహిళా సాధికారతకు మార్పు మొదట కటుంబ వ్యవస్థలో రావాలన్నారు. అబ్బాయి, అమ్మాయిలను సమానంగా ఒకేవిధంగా చూడడం అన్నివిషయాల్లో అసమానతలు లేకుండా చూడాలన్నారు. నేటి బాలికలే రేపటి మహిళలు కాబట్టి విద్యార్థినిల్లో మనోధైర్యం ఆత్మవిశ్వాసం, జీవితంలో సాధించాలన్న భావన వారిలో పెంపొందించాలన్నారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలు, చిత్రలేఖన పోటీలు వక్తృత్వ పోటీల్లో విజేతలైన విద్యార్థినిలకు బహుమతులు ప్రధానం చేశారు. అలాగే మహిళా పోలీస్ ఉద్యోగులకు సర్టిఫికెట్స్, గిఫ్ట్స్ ప్రధానం చేసి మహిళలను ఘనంగా సన్మానించారు.

## ఎన్టీఆర్ కాలనీ టిట్కో గృహాలకు మౌలిక వసతులు కల్పించాలి: సిపిఎం

**ఎమ్మిగనూరు.మార్చి 8 ప్రభాత వార్త :** పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలోని టీడ్కో గృహాలకు మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి పి. గోవిందు, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు రాముడు, లక్ష్మీ నరసయ్య, సురేష్, కృష్ణ, రమేష్ డిమాండ్ చేశారు. శనివారం భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ కాలనీ టీడ్కోగృహాలను సిపిఎం పార్టీ కార్యకర్తల బృందం ప్రజా చైతన్య యాత్ర లో భాగంగా సమస్యలను అధ్యయనం చేసింది. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పి. గోవిందు, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు రాముడు, లక్ష్మీ నరసయ్య, సురేష్, కృష్ణ, రమేష్ మాట్లాడుతూ ఎన్టీఆర్ కాలనీలో సుమారు మూడువేల టీడ్కోగృహాలను ప్రభుత్వం నిర్మించింది. గతంలో వైసీపీ ప్రభుత్వం గానీ, నేటి కూటమి టిడిపి ప్రభుత్వం కానీ లబ్ధిదారులకు ఇళ్ళను కేటాయించడంలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఒక్కొక్క ఇంటిని ఇద్దరు లబ్ధిదారులకు కేటాయించడం వల్ల గొడవలు, సమస్యలు వచ్చాయని తెలిపారు. ప్రస్తుతం గృహాల సముదాయాలకు సరైన కరెంటు, తాగునీటి సౌకర్యం ,రోడ్లు, డ్రైనేజీ, మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం వల్ల గృహాలను కేటాయించినా లబ్ధిదారులు కూడా వాటిలో చేరటానికి సుముఖంగా లేరు. 3 వేల ఇండ్లను నిర్మించగా కేవలం 30 మంది మాత్రమే జీవనం సాగించటం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన రహదారిలో కరెంటు పోల్లకు లైట్లు లేకపోవడం వల్ల అంధకారంలో రోడ్లు ఉన్నదువల్ల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని, ఆ ప్రాంతంలో పట్టపగలే విష సర్పాలు తిరుగుతూ ఉండటంతో ప్రజలు మరింత ప్రాణభయానికి గురవుతున్నారని, టిట్కో గృహాల ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్న ప్రభుత్వము,పట్టిచుకోవడం లేదున్నారు ఇప్పటికైన్ ప్రభుత్వం మౌలిక వసతులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తుకారు.లేని పక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున రాస్తారోకలు చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పాల్గొన్నారు

## గౌరవ సలహాదారులుగా వడ్డెమన్ గోపాల్ ఎన్నిక.

**: ఆదోని శాసనసభ్యుల డాక్టర్ పార్థసారథి వాల్మీకి మరియు గుడిసె అదికృష్ణమ్మా సహకారం తో హమాలీల సమస్యలను పరిష్కరిస్తాం.**

**ఆదోని మార్చి8 ప్రభాతవార్త :** ఆదోని మునిసిపాలిటీ పరిధిలోని మార్కెట్ యాడ్ సమీపాన ఉన్నటువంటి సెంట్రల్ వేరే హౌస్ బియ్యం గోడన్ హమాలి యూనియన్ నూతనంగా గౌరవ సలహాదారులను ఎన్నుకోవడం జరిగినది ఈ కమిటీ నందు ఆదోని తెలుగుదేశం పార్టీ మాజీ బీసీసెల్ ప్రధాన కార్యదర్శి వడ్డెమన్ గోపాల్.హమాలీ యూనియన్ కమిటీ అధ్యక్షులు బండారి కృష్ణ. కార్యదర్శి జీ సి క్రిష్టప్ప. ఉపాధ్యక్షులు బండారి మారెప్ప కమిటీ ఆధ్వర్యంలో ఎనికొన్నారు వడ్డీదేమన్ గోపాల్ మాట్లాడుతూ దాదాపు గా 50 సంవత్సరాలుగా ఆదోనిలో నడిబడ్డులో ఉన్నటువంటి సెంట్రల్ వేరే హౌస్ ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉన్నది ఇందులో కూలి పని చేస్తూ నివాసమున్నటువంటి నిరుపేద హమాలీల కడుపు కొట్టేందుకు గత వైస్సార్ ప్రభుత్వం లో సెంట్రల్ సెంట్రల్ వేరే హౌస్ బియ్యం రాకుండా చెందిన కొంతమందివైస్సార్ నాయకులకు కాంట్రాక్ట్ ఒప్పందం కుదిరించినారు అప్పటి వైయస్సార్ ప్రభుత్వం నాయకులు నిరుపేద హమాలీల కడుపు కొట్టేందుకు కుట్ర పన్నారు ఇందులో భాగంగానే బియ్యం రవాణా అక్కడకు మార్చడం జరిగినది ఇన్ని సంవత్సరాలు లేకుండా రక్షణ ఇప్పుడు వచ్చింది ఆదోని నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పార్థసారథి వాల్మీకి. గుడిసె కృష్ణమ్మ సహకారం తో ఆదోని సెంట్రల్ వేర్హౌస్ గోడౌన్ హమాలీల రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కే బి రాము రమేష్ వినోద్ ఉరుకుందు ఈరన్న రాము అంజి బి రమేష్ చిన్న లక్ష్మణ్ రామాంజి ఎల్లప్ప ముని మొదలగు సంఘము సభ్యులు పెద్ద ఎతున్న పాలుగోన్నారు

## సెయింట్ క్లారెట్ స్కూల్‌లో అన్యువల్ డే సెలబ్రేషన్స్

**కల్లూరు, మార్చి 8, ప్రభాతవార్తః** కర్నూలు అర్బన్‌లోని సెయింట్ క్లారెట్ ఇంగ్లీషుమీడియం స్కూల్ నందు స్కూల్ అన్యువల్ డే మరియు మహిళా దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపాల్ రెవ.ఫాదర్ హృదయ స్వామి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఈఓ శామ్యూల్ పాల్ హాజరయ్యారు. ఈసందర్భంగా డిఈఓ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు స్కూల్ అన్యువల్ డే నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. పిల్లలు ఎంతో కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని వారు అనుకున్నది సాధిస్తారని తెలిపారు. కల్లూరు ఎంఈఓ ఎం శ్రీనివాసులు, జి వనజ కుమారి, ఐఐటి డిఎం డీన్ సత్యబాబు, రెవ బెన్నీ మ్యాచు బెన్నీ మ్యాత్యు స్కూల్ స్టాఫ్ మరియు స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## కొలనుభారతితో ప్రత్యేక పూజలు

**కొత్తపల్లె, మార్చి 8, ప్రభాతవార్తః** కొలనుభారతి క్షేత్రంలో శనివారం ఆలయ పురోహితులు శ్రీనివాసశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా అమ్మవారికి చారుగోషిని నది జలాలతో అభిషేకం, కుంకుమార్చన, పుష్పార్చన నిర్వహించి లోక కళ్యాణం కోసం ప్రత్యేక హోమాలు నిర్వహించారు. శనివారం సెలవుదినం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని కాయ కర్పూరం సమర్పించారు. చిన్నారుల

# బధిరుల మధ్య.. మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉంది

**– నంద్యాల ఎంపి శబరి**

**నంద్యాల, మార్చి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** బధిరుల మధ్య నిర్వహించిన అంతర్జాతీయ మహిళాదినోత్స వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని నంద్యాల ఎంపి, లోకసభ టిడిపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డా.బైరెడ్డి శబరి అన్నారు. నంద్యాల పట్టణం లో రాష్ట్రస్థాయి బదిర (మూగ,చెవిటి) మహిళలు నిర్వహించిన అంతర్జాతీయ మహిళాదినోత్స వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న బైరెడ్డిశబరి మాట్లాడుతూ ప్రతిభకు అంగవైకల్యం అడ్డురాదని బధిర మహిళలు నిరూపించారన్నారు. దేశం మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నద న్నారు. అన్ని ఉన్న సకలాంగులు తప్పులు చేస్తుండగా మూగ, చెవిటి మహిళలు ఉన్నతచదువులు చదివి ఉపాధి పొ ంది ఆదర్శంగా నిలిచారన్నారు. ఎక్కడైనా శుభకార్యాల్లో కేక్ కట్ చేస్తే కేరింతలు, చప్పట్లు కొట్టడం సహజమని, అంతర్జాతీయ మహిళాది నోత్స వ వేడుకల్లో మూగ,చెవిటి మహిళలు కేక్ కట్ చేయగానే రెండు చేతులు పైకెత్తి చేతులు ఊపుతూ ఆనందం వ్యక్తం చేయడం తన మనసుకు హత్తుకుందన్నారు. ప్రతి విద్యార్థి చదువు కొనసాగించి సమాజంలో గౌరవంగా బతికేందుకు చదువును ఆయు ధంగా వినియోగించుకో వాలని సూచించారు. ఉద్యోగ, ఉపాధి పొందుతున్న బధిర మహిళలే సామాజిక స్ఫూర్తి అంటూ మహిళా సాధికారికత అంటే ఇదే అన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి బధిరులు నంద్యాలకు వచ్చి తనకు అందించిన అపూర్వ స్వాగతం జీవితంలో మరచిపోలేనంటూ అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజే శారు. ఏ సమస్య ఉన్న తనకు ఫోన్ చేస్తే స్పందిస్తానని బైరెడ్డిశబరి సూచించారు. అనంతరం ఎంపిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అయ్యలూరిమెట్ట నవజీవన్ మూగ చెవిటి పిల్లల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ పద్మావతి, బధిర మహిళాసంఘం రాష్ట్ర ఆర్గనైజర్ ఎం.మేరీ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు టిఆర్‌వి. సత్యవాణి, ధరణి, స్వర్ణ, మంజుల, వరలక్షి్మ, రామాంజనమ్మ, తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల జూనియర్ అసిస్టెంట్ మూగి, వినీత, నంద్యాల కోర్టు జూనియర్ అసిస్టెంట్ పాశంవెంకటకళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్ ప్రజా సమస్యల.. పరిష్కారానికి కృషి

**: ప్రజల నుంచి 150 అర్జీల స్వీకరణ**
**: ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి**

**ఆత్మకూరు,మార్చి08,ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తాను ఎప్పుడు అందుబాటులో ఉంటానని శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయ ఆవరణంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల వద్ద నుంచి 150 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక ఎంఎల్ఏలచే ప్రజా సమ్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించేందుకు శనివారం ప్రత్యేకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించాలన్న ఆదేశాలు ఉన్నాయన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారుల సమక్షంలో ప్రజా సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించి పలు సమస్యలను అక్కడిక్కడే పరిష్కరించామన్నారు. ఆత్మకూరు పట్టణంలో తాగునీరు కలుషితం కాకుండా పట్టణ వ్యాప్తంగా నూతన తాగునీటి పైపులైన్ వేస్తామని అందుకు అవసరమైన ఉత్తర్వులు ఇచ్చామన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకోని వాటి పరిష్కార దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తాందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రత్నరాధిక, ఎంపిడిఓ, మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు, పోలీసు, మున్సిపల్ అధికారులు, టిడిపి పట్టణ అధ్యక్షులు వేణు, కార్యదర్శి అబ్దులాపురం బాష, మండల అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి: ఆదోని డీఎస్పీ

**ఆదోని మార్చి 8 ప్రభాతవార్త :** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆదోని డిఎస్పి హేమలత అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఆదోని డి.ఎస్.పి హేమలతని కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ కౌన్సిలర్ వెళ్లాలా లలితమ్మ, మైనార్టీ నాయకులు నూర్జహాన్, బీజేపి సౌత్ కార్యదర్శి విజయలక్ష్మి,మహిళా మోర్చా అధ్యక్షులు ఉషారాణి, లక్ష్మి, శ్రీదేవి తదితరులు మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ అహోబిల నరసింహస్వామి ఆశీస్సులు అందాలి

**–మూలసాగరం బండితిరునాల వేడుకల్లో పాల్గొన్న అభిరుచిమధు**

**నంద్యాల, మార్చి 8, ప్రభాతవార్త ప్రతినిధి** రాష్ట్రంలోని ప్రజలందరికి అహోబిల లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు అందాలని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు ఆకాంక్షించారు. నంద్యాల పట్టణం మూలసాగరంలో గ్రామనాయకులు లక్ష్మిరెడ్డి, ఉపేంద్రనాథరెడ్డి, స్వామిరెడ్డిల ఆహ్వానం మేరకు అభిరుచిమధు శనివారం తిరునాల వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవుడి బండి ఊరేగింపునకు వచ్చిన అభిరుచిమధుకు ఘనస్వాగతం పలికారు. బండితిరునాలలో అధికసంఖ్యలో ప్రజలు పాల్గొని ఇంటింటికి తిరిగి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసే అన్నప్రసాద వితరణకు ప్రతి ఒక్కరు శక్తికొద్ది కానుకలు సమర్పించారు. ఇందులో భాగంగా అభిరుచి మధు పొట్టేళ్ల మొక్కుబడి తీర్చుకుని బండివెంట ఇంటింటికి తిరిగారు. అనంతరం అభిరుచి మధు మాట్లాడుతూ అహోబిల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు కన్నులపండువగా జరుగుతున్నాయన్నారు. బ్రహ్మోత్సవాలకు అన్ని రాష్ట్రాల నుంచి ప్రజలు వస్తున్నారన్నారు. బ్రహ్మోత్సవాల్లో స్వామి వారి అలంకరణలు, దోలు, సన్నాయి వాయిద్యాలు, వేదమంత్రాలు కనువిందు కలిగిస్తాయన్నారు. ప్రతి ఏటా ఆన వాయితీగా మూలసాగరం బండితిరునాల జరుగుతుందన్నారు. ప్రతి ఇంటి నుంచి స్వామి బ్రహ్మోత్సవాలకు తోచినంత సాయం చేసే అదృష్టం దక్కడం భాగ్యమని అభిరుచిమధు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# మైపర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**కర్నూలు విద్య, మార్చి 8, ప్రభాతవార్తః** నగరంలోని బి క్యాంపు నందు మైపర్ ఫార్మసీ కళాశాల యందు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటి కలెక్టర్, జనరల్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సింధు సుబ్రమణ్యం పాల్గొని విద్యార్థులను అభినందించి స్త్రీలు అన్నివిధాల అభివృద్ధిచెందాలని వారు అభివృద్ధి చెందాలంటే విద్య ఒక్కటే మార్గమని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డా.ఆదిమూలపు సతీష్ పాల్గొన్నారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డా.స్టెల్లా సతీష్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు తమ మంచి నడవడిక అలాగే తల్లిదండ్రులు తమ అమాయిలకు అబ్బాయిలతో సమానంగా విద్యను అభ్యసించు టకు పంపుచున్నారు. దీన్ని ఉపయోగించుకొని వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె మహాలక్ష్మీ, వైస్ ప్రిన్సిపాల్ డా.కాసర్ల సురేష్, అకాడమిక్ డీన్ డా.రాజ్‌కుమార్, ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులకు కబడ్డీ, కోకో, చెస్, క్యారమ్స్ పోటీలు నిర్వహించి విజేతలకు అతిథుల ద్వారా బహుమతులు అందజేయడం జరిగింది.

# వ్యవసాయ బావిలో పడి చుక్కల దుప్పి మృతి

**పాములపాడు (రూరల్), మార్చి 8, ప్రభాతవార్తః**

పాములపాడు మండల పరిధిలోని ఎర్రగూడూరు గ్రామ సమీపంలో వ్యవసాయ బావిలోపడి చుక్కల దుప్పి మృతి చెందింది. శుక్రవారం రాత్రి చుక్కల దుప్పి వెంట కుక్కలు పడడంతో కుక్కల దాడి తప్పించుకునే ప్రయత్నంలో రాత్రిపూట కావడంతో చుక్కల దుప్పి తప్పించుకునే క్రమంలో ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఆత్మకూరు ఫారెస్టు అధికారులు శనివారం దుప్పి మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకూరు ఫారెస్టు కార్యాలయానికి తరలించారు.

# ఎగువ అహోబిలంలో చంద్రప్రభ వాహనంపై కొలువైన ఉత్సవమూర్తులు

**– దిగువ అహోబిలంలో హనుమంతవాహనంపై ప్రహ్లాదవరదస్వామి**

**నంద్యాల, మార్చి 8, ప్రభాతవార్త ప్రతినిధి** పుణ్యక్షేత్రమైన అహోబిల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి ఎగువ అహోబిలంలో చంద్రప్రభవాహనంపై ఉత్సవమూర్తులు జ్వాలానరసింహస్వామి, శ్రీదేవి, భూదేవిలు దర్శనమిచ్చారు.చంద్రప్రభవాహనంపై స్వామి చంద్రమండలం నుంచి భూలోకానికి వచ్చి భక్తులను ఆశీర్వదించినట్లుగా కనిపిస్తారని అర్చకులు తెలిపారు. దిగువ అహోబిలం లో రాత్రి హనుమంతవాహనంపై ఉత్సవమూర్తి ప్రహ్లాదవరదస్వామి కొలువయ్యారు. ఎగువ అహోబిలంలో శనివారం ఉదయం శేషవాహనసేవను నిర్వహించారు. కృత, ద్వాపర, త్రేతాయుగంలో విష్ణుమూర్తి ఒక్కొ సేవకుడిగా అవతరించి కలియుగంలో రామానుజులుగా భక్తులకు ఆధ్యాత్మిక విజ్ఞానాన్ని అందించడమే శేషావతరంగా పేర్కొంటారు. శేషవాహనంలో వైష్ణవమూర్తి నిలబడితే గొడుగు, కూర్చుంటే వాహనం, పవళిస్తే పానుపులా ఆదిశేషుని అవతారంలో నరసింహస్వామి దర్శనమిస్తారు. శేషవాహనాన్ని గురించి అహోబిల దేవస్థానం ప్రధాన అర్చకుడు కెపి.వేణుగోపాలన్ వివరిస్తూ 'కూర్మాడిదివ్యలోకం తదనిమదమయ' మని పురాణం చెప్పినట్లు భగవంతుడు సాక్షాత్తూ వైకుంఠలోకంలో కూర్మాసనంపై మణిమంటపం నందు శ్రీదేవి, భూదేవి, జ్వాలానరసింహస్వామితో కలిసి చేతిలో శ్రామణ దమనిక బయలుదేరే పాదం ఉన్నట్లు స్వామితో కలిసి విశ్వక్సేనుడు, తదితరులు కొలువై ఉన్నట్లు శేషవాహనంలో కనిపిస్తారన్నారు. సవ్యంపాదు ప్రసాదియా అన్నట్లు కుడిపాదమును దాచుకుని ఎడమపాదమును మడచుకుని కుడిహస్తంతో అభయమిస్తూ ఎడమహస్తం భూమికి మోపుతూ వజ్రకిరీటాలతో ఉభయనాశ్చియార్‌లతో కలిసి ఉత్సవమూర్తి ఎగువ అహోబిల పరిసరాల్లో ఊరేగారు. అలాగే దిగువ అహోబిలంలో శనివారం ఉదయం

యోగానృసింహ గరుడవిమానసేవలో భాగంగా ఉత్సవమూర్తులు శ్రీదేవి, భూదేవి, ప్రహ్లాదవరద స్వాములు గరుడవాహనంపై కొలువయ్యారు. ప్రత్యేక

పూజల అనంతరం ఉత్సవమూర్తులకు దిగువ అహోబిలపరిసరాల్లో గ్రామోత్సవం నిర్వహించారు. అభిషేకంలో భాగంగా దిగువ, ఎగువ అహోబిలాల్లో మధ్యాహ్నం ఉత్సవమూర్తులకు అభిషేకం నిర్వహించారు. దిగువ అహోబిలంలో అభిషేకానంతరం ఉత్సవమూర్తులకు గ్రామోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మఠంజనరల్ మేనేజర్ మురళీధరన్, జాబితాసలహాసంఘ సభ్యులు వైకుంఠం, మణి యందర్, అడ్మినిస్ట్రేషన్ సుదర్శన్, ఆళ్లగడ్డ విద్యుత్ డిఇఇ రవికాంత్‌చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

**అహోబిలంలో నేడు:** అహోబిల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఎగువ అహోబిలంలో ఉదయం ఉత్సవం, మధ్యాహ్నం అభిషేకం, రాత్రి శరభవాహనం, దిగువ అహోబిలంలో ఉదయం శేషవాహనం, మధ్యాహ్నం అభిషేకం, రాత్రి చంద్రప్రభవాహనసేవను నిర్వహిస్తున్నట్లు అహోబిలమఠం, దేవస్థానం ప్రతినిధులు తెలిపారు.

# గుర్తు తెలియని శవం...

**: బిక్షాటన చేసే వ్యక్తి శవంగా గుర్తించిన పోలీసులు..**

**మిడుతూరు మార్చి 8 ప్రభాతవార్త:** మండలంలోని తలమడిపి పాత చెక్పోస్ట్ నుండి మంచాలకట్టకు వెళ్లే రహదారి పక్కన ఒక వ్యక్తి మృతి చెందినట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ ఓబులేసు, పోలీసు సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పరిశీలించారు. అయితే మృతుని కి దాదాపు 80 సంవత్సరాలు వయస్సు ఉండవచ్చని, సంచిలో చిల్లర ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో ఆ వృద్ధుడు బిక్షాటన చేసే వ్యక్తి గా ప్రాథమికంగా గుర్తించారు.

# భార్యను చంపిన భర్త అరెస్ట్

**– రిమాండ్‌కు తరలింపు – సీఐ రమేష్‌బాబు**

**కొలిమిగుండ్ల, మార్చి8, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని బెలుం శింగవరం గ్రామంలో ఈనెల 6వ తేదిన భర్త చేతిలో హత్య కాబడిన బిజ్జం మనోహరమ్మ హత్యను చేసిన భర్త బాచం చిన్న వెంకట్రామిరెడ్డిని శనివారం అంకిరెడ్డిపల్లె వద్ద అరెస్ట్ చేసినట్లు సీఐ రమేష్‌బాబు విలేకరుల సమామావేశంలో తెలియజేశారు. వివరాల్లోకి వెళితే బాచం చిన్న వెంకట్రామిరెడ్డి తాగుడుకు బానిసై మరియు అక్రమ సంబంధాలు పెట్టుకుని తన ఆస్థినంతా పొగొట్టుకుని తాగుతూ తిరుగుతుండేవాడు. ఇతన్ని భార్య బిజ్జం మనోహరమ్మ కూలీ పనికి పోతు జీవిస్తుండేది. ఆమె మీద అనుమానం పెంచుకుని ఈనెల 6వ తేదిన తల పై రోకలిబండతో బలంగా కొట్టడంతో తీవ్ర రక్తస్రావమై పడిపోయింది. విషయం తెలుసుకున్న సీఐ రమేష్‌బాబు హుటాహుటినా ఘటన స్థలానికి చేరుకుని మనోహరమ్మను బనగానపల్లె ప్రభుత్వాసుపత్రిలో చేర్పించగా ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలి తండ్రి గడ్డం తిమ్మారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. అనంతరం వెంకట్రామిరెడ్డిని కోవెలకుంట్ల కోర్టులో హాజరుపరచగా జడ్జి ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రమేష్ బాబు తెలియజేశారు.

# 12న వైసీపీ ఆధ్వర్యంలో చేపట్టబోయే యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**– నంద్యాల జిల్లా వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు గుండం నాగేశ్వరరెడ్డి**
**– విదా ర్థులను సైతం నయవంచనకు గురిచేస్తున్న కూటమి ప్రభుత్వం**
**– ఫీజు రీఎంబర్స్‌మెంట్ రూ.3200కోట్లు వెంటనే విడుదల చేయాలి**

**బనగానపల్లె, మార్చి8, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు నంద్యాల జిల్లా వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు గుండం నాగేశ్వరరెడ్డి విలేకరుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గుండం నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ విదా ్యదీవెన, వసతి దీవెన, అమ్మకు వందనం లాంటి పథకాలకు సంబంధించిన డబ్బును చెల్లించకపోవడం పై కూటమి ప్రభుత్వం పై ఫైర్ అయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఇంట్లో ఎంత మంది చదువుతుంటే అంతమందికి అమ్మకు వందనం పథకం అందించడం జరుగుతుందని మహిళలను మోసం చేయడమే కాకుండా చివరకు విద్యార్థులను సైతం ఫీజు రీఎంబర్స్‌మెంట్ చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి త్వరలోనే విద్యార్థులు చరమగీతం పాడడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఫీజు రీఎంబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో కొన్ని చోట్ల విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన జరిగాయని తెలిపారు. అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా వైసీపీ కంకణం కట్టుకోవడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగానే ఈనెల 12వ తేదిన జరగబోయే రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో యువత పోరు కార క్రమాన్ని దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు. వైసీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యువకులే వైసీపీకి గుండెలాంటి వారని తెలిపారు. అందుకే అదే రోజు యువత పోరు కార క్రమాన్ని వైసీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తలపెట్టడం జరుగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని వర్గాలను ప్రజలను మోసం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె నియోజకవర్గ వైసీపీ విద్యార్థి సంఘం అధ్యక్షులు పూజారి శ్రీనివాసులు, బనగానపల్లె మండల యువజన అధ్యక్షులు తూర్పింటి శ్రీనివాసరెడ్డి, కోవెలకుంట్ల వైసీపీ మండల యువజన అధ్యక్షులు రాంభూపాల్‌రెడ్డి, సంజామల మండల వైసీపీ యువజన అధ్యక్షులు తోట వెంకటేశ్వరరెడ్డి, కోవెలకుంట్ల మ ండల వాణిజ్య విభాగం అధ్ యక్షులు నాగిరెడ్డి, అంబటి రవికుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి బావితరాలకు బాసటగా నిలువండి

**కోవెలకుంట్ల, మార్చి 8,ప్రభాతవార్త** బావితరల వారి కోసం ప్రతి ఒక్కరు వీలైనన్ని మొక్కలు నాటి రాబోవుతరము వారికి బాసటగా నిలువాలని రోడ్డుభవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి సతీమని బిసి ఇందరారెడ్డి పిలుపు నిచ్చారు. కోవెలకుంట్ల పట్టణంలో సంస్కృత పాఠశాల్లో నూతనంగా దాతల సహకారముతో ఈఓ ప్రకాశ్‌నాయుడు

సారథ్యంలో నిర్మించిన శివాలయ అలవరణములో బిసి ఇందిరమ పూజలు చేశారు అనంతరనము ఈఓ ప్రకాశ్‌నాయుడు నేతృత్వంలో దిగుమతి చేసిన మేలురకము జాతికి చెందిన మొక్కలను అలయ ప్రాంగణములో నాటారు.అనంతరమొ మహిళా దినోత్సవాన్నిపురస్కరించుకుని ఏర్పాటు చేసిన బాల్‌బాట్‌మెంటు పోటీలను సర్వీస్ చేసి అమె ప్రారంబించారు. అనంతరము అక్కడే ఉన్న మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ లోకి వెళ్లి అక్కడ వారు చేస్తు సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంత నము సంస్థ అద్యక్షులు జివిసుబ్బారెడ్డి, చైర్మన్ డాక్టరు వెంకటేశ్వరరెడ్డిలు బిసి ఇందిరామ్మ శాలువ కప్పి సన్మానించారు. అనంతరము ప్రభుత్వం అసుపత్రిలో డాక్టరు చంద్రశేఖరెడ్డి నేతృత్వంలో మొక్కలు నాటారు అక్కడున్న రోగుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈకార్యక్రమంలో బివి.ప్రసాదరెడ్డి తెలుగు దేశం పార్టి సీనియర్ ముస్లీం నాయకుడు యస్ఎ గఫూరు(ప్రగతిపబ్లిక్‌స్కూలు) ,తెలుగు దేశం పార్టి టౌన్ అద్యక్షులు పెనుగొండ రాజశేఖరు, గడ్డం అమరనాదరెడ్డిగడ్డం నాగేశ్వరరెడ్డి కట్టుబడి కుళాయి, మురళీ, పొట్టిపడు సుబ్బారెడ్డి, డాక్టరు చంద్రశేఖరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెండు ఆలయాల్లో హుండీలు చోరీ

**– మరో ఆలయం వద్ద రెక్కీ నిర్వహించిన గుర్తుతెలియని దుండగులు**

**రుద్రవరం, మార్చి 8, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన రుద్రవరంలోని రెండు ఆలయాలలో గుర్తుతెలియని వ్యక్తులు హుండీలను చోరీచేసినటు్ల గ్రామస్తులు తెలిపారు. గ్రామంలోని ప్రధాన కూడలిలోని మరో ఆలయం వద్ద దుండగులు రెక్కీ నిర్వహించినట్లుగా తెలుస్తుంది. గ్రామంలోని భాస్కరనందీశ్వరస్వామి ఆలయప్రాంగణంలో గల బ్రహ్మంస్వామి గుడిలోని హుండీని, ప్రక్కనే ఉన్న కాశిరెడ్డినాయన గుడిలోని మరో హుండీ చోరీకి శుక్రవారం పాల్పడ్డారు. శనివారం ఉదయం రెండు ఆలయాలలో పూజలు చేసేందుకు వెళ్లిన ఆలయ నిర్వాహకులకు గుడిలో హుండీలు కనిపించకపోవడంతో చోరీ జరిగినట్లుగా గుర్తించారు. గ్రామంలోని ప్రధాన కూడలిలోని అమ్మవారిశాలలో చోరీకి ప్రయత్నించి విఫలమయ్యారు. అమ్మవారిశాల వద్ద ఏర్పాటుచేసిన సిసికెమెరాల్లో గుర్తుతెలియని వ్యక్తి నల్ల దుస్తులు ధరించి ముఖానికి మాస్కు వేసుకుని పల్సర్‌బైకుపై వచ్చినట్లుగా రికార్డు అయింది. ఈచోరీపై నిర్వాహకులు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు సిఇసికెమెరాలో చోరీకి సంబంధించిన ఆధారాల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. దుండగులను గుర్తించి భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండ పోలీసులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# వాంతులు విరేచనాలతో మంచం పట్టిన చిన్నారులు

**- వెల్దుర్తి,రత్నాపల్లిలో వాంతులు,విరేచనాలతో మంచం పట్టిన ప్రజలు..**
**- గ్రామాల్లో పడకేసిన పారిశుద్ధ్యం నడిరోడ్డుపై ప్రవహిస్తున్న కాలువలోని మురికినీరు..**

**వెల్దుర్తి,మార్చి,ప్రభాతవార్త** వెల్దుర్తి మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు జ్వరం,వాంతులు,విరేచనాలు,ఒళ్లునొప్పులతో అల్లాడుతున్నారు. వీరిలో ముఖ్యంగా చిన్నారులు వాంతులు విరేచనాలతో మంచం పట్టిన వైనం వెల్దుర్తి మండలం లోని వెల్దుర్తి,రత్నాపల్లి గ్రామాల్లో చోటుచేసుకుంది. వెల్దుర్తికి చెందిన 15వ వార్డులో నివాసముంటున్న పద్మవిద్యావికాస్ పాఠశాల విద్యార్థి ఇంతియాజ్ గత 3 రోజులుగా వాంతులు,విరేచనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు.అతని తల్లితండ్రులు శనివారం వెల్దుర్తి సిహెచ్‌సిలో చేర్పించారు.అదేవిధంగా 1వ వార్డులో ఉన్న చిన్నారి హేమరితీష్‌కు సైతం వాంతులు, విరేచనాలు ఉన్నాయి.ఇతను సిహెచ్‌సిలో చేరగా వైద్యులు,వైద్యసిబ్బంది చికిత్స చేస్తున్నారు.ఇక రత్నాపల్లి ఎస్సీ కాలనీలో నివాసముంటున్న లక్ష్మీ వాంతులు,విరేచనాలతో ఆసుపత్రిలో చేరింది.ఈమె ఇంట్లోనే యల్లరాజు,డేవిడ్‌లు ఇదే ఆసుపత్రిలో చికిత్స పొంది డిస్చార్జ్ కాగా లక్ష్మీ చికిత్స పొందుతుంది. చెరుకులపాడుకు చెందిన ఒక మహిళ జ్వరం,గన్యా నొప్పులతో బాధపడుతున్నట్లు తెలిపింది. మండలం లోని ప్రతి గ్రామంలో మురికినీరు నడిరోడ్డుపై ప్రవహిస్తుండడం సర్వసాధారణం,దీంతో దోమలు వ్యాప్తి చెంది,ఈగలు పెరిగి అవి తినే ఆహారంపై పడి

ఇలా జ్వరాలు,వాంతులు,విరేచనాలు వస్తున్నట్లు తెలిసింది.సంబంధిత అధికారులు,వైద్యఆరోగ్యశాఖ వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఇలా మంచం పట్టినప్పుడు మాత్రం ఆయా గ్రామాల్లో పారిశుద్ధ్యపనులు చేయడం,బ్లీచింగ్‌పౌడర్ చల్లించడం జరుగుతున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు.ఇక మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలో పబ్లిక్ త్రాగునీటి కొళాయిలకు ట్యాప్‌లు లేక కొళాయి నీరు నడిరోడ్లపై ప్రవహిస్తూ ప్రజలకు, బాటసారులకు, విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నట్లు 1వ వార్డు ప్రజలు తెలిపారు.పట్టణంలోని పలు వార్డుల్లో ఉన్న ఇలాంటి కొళాయిలకు ట్యాప్‌లు బిగించాలని లేకపోతే వాటిని మూసివేయాలని కోరుతున్నారు.